PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 174 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 14 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

# ఇది ఆరంభం మాత్రమే..

## గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి

**- సీఎం చంద్రబాబు**

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ



**నేటి శుభోదయ, అమరావతి :** మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు. గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు. అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ ....

▸▸2



# పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం..!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

▸▸2

# కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధం..

## - పాక్ కొత్త కుట్ర ఇదేనా?



- హమాస్-లష్కర్-జైష్ సంబంధాలపై భారత భద్రతా వరాల హెచ్చరిక
- పీవోకేలో సొరంగ యుద్ధానికి ఉగ్రవాదుల సన్నద్ధతపై ఆందోళన
- హమాస్ నుంచి గెరిల్లా యుద్ధ నైపుణ్యాలు పొందే అవకాశం

▸▸2

# ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు : జగన్

- కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్
- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్



**నేటి శుభోదయ, కర్నూల్ :** రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష ...

▸▸2

# గుజరాత్‌ను వణికిస్తున్న చాందీపుర వైరస్..

## నెల రోజుల్లో 25 మంది చిన్నారుల బలి



- వైరస్ వాహకాల కోసం వేలాది శాంపిళ్లను పరీక్షించినా ఫలితం శూన్యం
- దోమలు, ఇతర కీటకాలపైనా అనుమానం
- పరిశోధనలు ముమ్మరం చేసిన బృందాలు
- 2024లోనూ ఇదే పరిస్థితి.. అంతుచిక్కని వైరస్ మూలాలపై ఆందోళన

**నేటి శుభోదయ, గుజరాత్ :** గుజరాత్‌లో చాందీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. గత ఐదు వారాల వ్యవధిలోనే ఈ వైరస్ బారినపడి 25 మంది చిన్నారులు మరణించడం ఆందోళన కలిగిస్తోంది. అయితే, ఈ వైరస్‌ను వ్యాప్తి చేస్తున్న కారకం (వెక్టర్) ఏమిటన్నది ఇప్పటికీ అంతుచిక్కకపోవడం శాస్త్రవేత్తలను, ప్రజారోగ్య నిపుణులను గందరగోళానికి గురిచేస్తోంది. జూన్ 30 నుంచి మొదలైన ఈ వ్యాప్తిలో ఇప్పటివరకు 39 మంది చిన్నారులకు వైరస్ సోకినట్లు గుజరాత్ ప్రభుత్వం ధ్రువీకరించింది. వైరస్ వ్యాప్తికి ప్రధాన కారణమైన 'శాండ్‌ఫ్లై' అనే ఇసుక ఈగలను వేల సంఖ్యలో పరీక్షించినప్పటికీ, వాటిలో వైరస్ ఆనవాళ్లు కనిపించలేదు. దోమలు, ఇతర కీటకాలపై జరిపిన పరీక్షల్లోనూ ఫలితం...

2

# ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి : పవన్ కల్యాణ్

- ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం
- మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి

▸▸2



# పోలీసులతో కూడా చంద్రబాబు భజన చేయించుకుంటున్నారు : పేర్ని నాని

- ఎస్పీలు, సీఐలతో ముఖ్యమంత్రి నేరుగా సమీక్షలు చేయడం సరికాదన్న పేర్ని నాని
- స్థానిక ఎన్నికల్లో పోలీసులను అడ్డగోలుగా వాడుకునేందుకే ఈ సమీక్షలు అని ఆరోపణ
- ప్రియాంక హత్యపై పవన్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్న



▸▸2

# ఖర్గేకు అవమానం..

## రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు



- ఖర్గే పర్యటించిన స్థలాన్ని శుద్ధి చేయడంపై షర్మిల తీవ్ర ఆగ్రహం
- ఇది దళితుల వ్యక్తిత్వానికి జరిగిన అవమానమంటూ విమర్శ
- బీజేపీ కుల వివక్షకు, విభజన రాజకీయాలకు నిదర్శనమని ఆరోపణ
- ఆగస్టు 14న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, సత్యాగ్రహానికి పిలుపు

2

# ఏపీ ఇంధన రంగంలో కీలక మార్పులకు శ్రీకారం..

## 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫోకస్

- రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం
- సెప్టెంబర్ నాటికి 6 లక్షల 'పీఎం సూర్య ఘర్' సోలార్ కనెక్షన్ల ఏర్పాటుకు ఆదేశం
- విద్యుత్ కొనుగోలు సగటు ఖర్చును యూనిట్‌కు రూ.4కు తగ్గించాలని లక్ష్యం
- రాష్ట్రంలో విద్యుత్ సంస్థలకు పనితీరు ఆధారిత రేటింగ్ విధానం ప్రవేశపెట్టాలని సూచన



**నేటి శుభోదయ, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన రంగంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలు, సాధ్యసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇంధన శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టు వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనపై చర్చిస్తూ, రాష్ట్రంలోని ఇతర జలాశయాల వద్ద కూడా ఇలాంటి ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యతపై నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల నుంచి విద్యుదుత్పత్తికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి కొనసాగేలా ముందుగానే...

▸▸2

నేటి శుభోదయ

శుక్రవారం | హైదరాబాద్

14 - 08 - 2026

www.netisubhodaya.com



# ఇది ఆరంభం మాత్రమే..

## గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి

**మొదటిపేజీ తరువాయి..** నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు. అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పోలీసులతో కూడా చంద్రబాబు భజన చేయించుకుంటున్నారు : పేర్ని నాని

**మొదటిపేజీ తరువాయి..** సొంత పార్టీ నేతల భజనతో వచ్చే కిక్ సరిపోక, ఇప్పుడు సీఎం చంద్రబాబు ఏకంగా ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులతోనూ తనను తాను పొగిడించుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయి సీఐలు, ఎస్పీలతో ముఖ్యమంత్రే నేరుగా సమీక్షలు నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. డీజీపీ అసమర్థుడు కావడం వల్లే చంద్రబాబు రంగంలోకి దిగారా అని ప్రశ్నించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులను అడ్డగోలుగా వాడుకునేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సీఎం ధైర్యసాహసాలను కొందరు అధికారులు కొనియాడటాన్ని నిలదీస్తూ... నాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని, పదవులను లాక్కోవడమే చంద్రబాబు చూపిన ధైర్యమా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడుతూ, డాక్టర్ ప్రియాంకను కారుతో తొక్కి చంపిన దారుణ ఘటనను ఆయన ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా చిత్రీకరిస్తూ కొందరు పోలీసుల తీరుతో ఖాకీ దుస్తుల పరువు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ గురించి మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రియాంక దారుణ హత్యపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.

# గుజరాత్‌ను వణికిస్తున్న చాందీపుర వైరస్..

## - నెల రోజుల్లో 25 మంది చిన్నారుల బలి

**మొదటిపేజీ తరువాయి..** ప్రతికూలంగా వచ్చింది. 2024లో 28 మంది చిన్నారులు మరణించినప్పుడు కూడా పరిశోధకులకు ఇదే పరిస్థితి ఎదురైంది. ప్రస్తుతం గుజరాత్‌లోని 12 జిల్లాలు, రాజస్థాన్‌లోని 3 జిల్లాల్లో కేసులు నమోదయ్యాయి. సాధారణంగా తూర్పు గుజరాత్‌లో ఎక్కువగా కనిపించే ఇసుక ఈగలకు భిన్నంగా, పశ్చిమ గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలోనూ కేసులు వెలుగుచూడటంతో ఒకటి కంటే ఎక్కువ వాహకాలు ఈ వైరస్‌ను వ్యాప్తి చేస్తున్నాయా అనే అనుమానాలు బలపడుతున్నాయి. జాతీయ స్థాయి నిపుణుల బృందాలు రంగంలోకి దిగి దోమలు, పేలు, నల్లుల వంటి ఇతర కీటకాలపైనా దర్యాప్తు ముమ్మరం చేశాయి. పశువుల నుంచి సేకరించిన రక్త నమూనాల్లోనూ వైరస్ జాడ కనుగొనలేకపోయారు. వైరస్ వ్యాప్తి లేని సమయాల్లోనూ నిఘా పెట్టడం, నమూనాలను మరింత ఎక్కువగా సేకరించడం వంటి చర్యల ద్వారానే వైరస్ మూలాలను కనుగొనగలమని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి వైరస్ వాహకం ఏదో కచ్చితంగా తేలేవరకు, ఈ మహమ్మారిపై అనిశ్చితి కొనసాగుతూనే ఉంది.

# ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి : పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి..** ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

**మొదటిపేజీ తరువాయి..** పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధా న్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడ కుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధం.. పాక్ కొత్త కుట్ర ఇదేనా?

**మొదటిపేజీ తరువాయి..**
కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధానికి ఉగ్రవాద సంస్థలను పాక్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. హమాస్ నుంచి లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం)కు యుద్ధ నైపుణ్యాలు అందేలా పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐ వ్యూహం పన్నుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత కొంతకాలంగా హమాస్, పాక్ ఉగ్ర సంస్థల మధ్య పెరుగుతున్న సంబంధాలపై భారత భద్రతా సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో సొరంగాల ఆధారంగా గెరిల్లా యుద్ధం సాగించేలా లష్కర్, జైష్‌ను సిద్ధం చేయడం ఈ వ్యూహంలో భాగమని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ పోరులో ఉపయోగిస్తున్న సొరంగ యుద్ధ పద్ధతులను పాక్ ఉగ్ర సంస్థలకు అందించాలన్నది లక్ష్యంగా కనిపిస్తోందని అధికారులు అంటున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఉసానాస్ ఫౌండేషన్ తాజాగా విడుదల చేసిన 'హమాస్-పాకిస్థాన్ నెక్సస్: ఏ థ్రెట్ టు ఇండియా అండ్ ఇజ్రాయెల్' నివేదికలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించింది. పీవోకేలో భారీ సొరంగ వ్యవస్థలు ఏర్పాటైతే భారత సైన్యానికి కొత్త సవాలు ఎదురవుతుందని పేర్కొంది. గాజాలో ఇజ్రాయెల్ ఎదుర్కొంటున్న గెరిల్లా తరహా పోరును కశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు అనుసరించే అవకాశం ఉందని తెలిపింది. హమాస్ అనుభవం సొరంగ యుద్ధానికే పరిమితం కాదని నివేదిక పేర్కొంది. డ్రోన్లు, గ్లైడర్ల వినియోగంలోనూ ఆ సంస్థ అనుభవాన్ని పాక్ ఉగ్రవాదులు ఉపయోగించుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిలో వీటిని ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేసింది. ఈ వ్యూహం పాకిస్థాన్ సైన్యానికి మరో ప్రయోజనం కలిగించవచ్చని భారత అధికారులు చెబుతున్నారు. ఉగ్ర సంస్థలు ముందుండి పోరాడితే పాక్ సైన్యం వెనుక నుంచి మద్దతు ఇవ్వొచ్చని అంటున్నారు. దీంతో భారత్‌తో నేరుగా యుద్ధం చేస్తున్నట్లు ఆరోపణలు రాకుండా తప్పించుకునే అవకాశం పాక్‌కు ఉంటుందని ఓ ఐబీ అధికారి పేర్కొన్నారు.

# ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు : జగన్

**మొదటిపేజీ తరువాయి..**
సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహా వృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు. "ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నా రు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపా డని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్సైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు.

# ఏపీ ఇంధన రంగంలో కీలక మార్పులకు శ్రీకారం..

## 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫోకస్

**మొదటిపేజీ తరువాయి.. :** అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రతి ఆరేళ్లకు విద్యుత్ వినియోగం రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. పెరుగుతున్న ఈ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, తక్కువ ధరకే విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పీఎం సూర్య ఘర్' పథకం కింద సెప్టెంబర్ నాటికి 6 లక్షల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం కిందకు రాని మరో మూడు లక్షల కనెక్షన్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దీంతోపాటు, మరో 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి దరఖాస్తు చేయాలని అధికారులకు సూచించారు. 'పీఎం-కుసుమ్' పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, అదనంగా 2,000 మెగావాట్ల సామర్థ్యం కోసం కేంద్రాన్ని అభ్యర్థించాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే వ్యవస్థను రూపొందించేందుకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ వనరులను అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఈ ఏడాది సగటు విద్యుత్ కొనుగోలు ఖర్చును యూనిట్‌కు రూ. 4.60కి, 2029 నాటికి రూ. 4కి తగ్గించాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్రంలోని ఆరు విద్యుత్ సంస్థల (యుటిలిటీల) పనితీరును మెరుగుపరిచేందుకు 'పనితీరు ఆధారిత రేటింగ్' విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ప్రతి సంస్థకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలతో పోటీపడేలా వాటిని తీర్చిదిద్దాలని అన్నారు.

# ఖర్గేకు అవమానం.. రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు

**మొదటిపేజీ తరువాయి.. :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అవమానం జరిగిందంటూ, బీజేపీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని బీజేపీ, హిందుత్వ సంస్థలు గంగాజలంతో శుద్ధి చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీజేపీ కుల దురహంకారానికి, దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆరోపిస్తూ రేపు (ఆగస్టు 14) రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ ఘటనపై షర్మిల తీవ్రంగా స్పందించారు. "బీజేపీ చేసిన హవనం.. దళితుల వ్యక్తిత్వానికి జరిగిన హననం" అని ఆమె అభివర్ణించారు. దళితుల పట్ల వివక్ష చూపడమే బీజేపీ సిద్ధాంతమని, కులమతాల మధ్య విభేదాలు సృష్టించడం ఆ పార్టీ మనస్తత్వమని విమర్శించారు. రామ్ లీలా మైదానంలో ఖర్గే అడుగుపెట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం బీజేపీ పాటిస్తున్న అంటరానితనానికి, అసమానతలకు అద్దం పడుతుందని ఆమె మండిపడ్డారు. ఇది సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన చర్య అని, రాజ్యాంగ విలువలను తునాతునకలు చేసే ఈ రాక్షస చర్యను యావత్ దేశం ఖండిస్తోందని తెలిపారు.ఈ సిగ్గుమాలిన చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమిస్తోందని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు షర్మిల ప్రకటించారు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం ప్రతి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో భారీ మార్చ్, సత్యాగ్రహం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ధర్నా

**పెంటపాడు, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో పుంత పోరంబోకు స్థలంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పిల్ల పట్టాలు ఇవ్వాలని పెంటపాడు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ పెంటపాడు మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి, మండల నాయకులు బంకురు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సుమారు 50 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేదలు ఏ ప్రభుత్వం మారిన ఆ ప్రజా ప్రతినిధులకు ఇళ్లకు వెళ్లి పట్టాలు ఇవ్వాలని అధికారులకు విన్నవించిన ఈరోజు కూడా ఇళ్ల పట్టాలు రాలేదని వారు తెలిపారు. ప్రభుత్వం 2019 నుండి ప్రభుత్వ స్థలాలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఖాళీ స్థలాలు ఆక్రమిస్తే వారికి ఇల్లు నిర్మాణం చేయాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందని సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా మార్చి 2వ తేదీన ముదునూరు గ్రామంలో సభ ఏర్పాటు చేశారని ఆ సభకు వందలాదిమంది వారి సమస్యలు బృందం దృష్టికి తీసుకువచ్చారని మార్చి 23వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పేదలు సమీకరణై వారి సమస్యలు జాయింట్ కలెక్టర్ కి ఇచ్చారని కలెక్టర్ ఇచ్చిన అర్జీలను మండలాల వారీగా ఎమ్మార్వో కి పంపిస్తామని చెప్పారని అలాగే తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనస




భ్యులు ముదునూరు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సిపిఎం పార్టీ బృందం ఎమ్మెల్యే గారిని కలిశారని ఇళ్ల స్థలాలు సమస్య ఇంటి పట్టాల సమస్య ప్రస్తావించారని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తానని మాట ఇచ్చారని ఈరోజు పెంటపాడు మండల తాసిల్దారి గారికి వినతిపత్రం సమర్పించామని ఎమ్మార్వో గారుకూడా మీకున్న అర్హతలు ఏంటో నాకు ఇవ్వాలని అది చూసి మీకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారని వారు తెలిపారు. కావున వెంటనే ప్రజా ప్రతినిధులు అధికారులు ముదునూరు గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వడ్డి సత్యనారాయణ, బర్ల బాలాజీ,పెనగంటి దుర్గ, పళ్ళ బుద్ధన దానయ్య, కోలా వెంకటేశ్వర్లు,అద్దంకి రాజ కుమారి, ఉప్పు సుబ్బలక్ష్మి , వెలగవరపు దాసు,కారం సురేష్ ,అద్దంకి జానీ,ట్ప ఫ్రాన్సిస్ తదితరులు పపాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహణ



**అనంతపురం , ఆగష్టు 13, నేటి శుభోదయ :**
అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని మంత్రి స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ (పరిచయ కార్యక్రమం)

**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురంలో 2026–27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ (పరిచయ కార్యక్రమం) గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో క్రమశిక్షణతో కూడిన ప్రామాణిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, అవసరమైన సౌకర్యాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు.కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ, 2026–27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కళాశాల ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.



కళాశాల కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బీటెక్ విద్యను కేవలం డిగ్రీగా కాకుండా తమ భవిష్యత్‌కు బలమైన పునాదిగా భావించాలని సూచించారు. మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో డా. మనోహర్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా. లక్ష్మీనరసప్ప, అధ్యాపకులు, సిబ్బంది, 2026–27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన నూతన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల' చొరవతో నన్నయ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఊరట...!



**కోరుకొండ, ఆగష్టు 13, నేటి శుభోదయ :**
రాజానగరం మండలంలో గల ప్రముఖ విశ్వవిద్యాలయం నన్నయ యూనివర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగులు వారికున్న అనేక సమస్యలను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా, పూర్తి సానుకూలంగా స్పందించారు. ఇదే విషయంపై వారు నేడు పలు దఫాలు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు ఇతర యూనివర్సిటీ అధికారులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకొచ్చారు. అలాగే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు ఇతర సిబ్బందితో మాట్లాడిన అనంతరం ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన ప్రతిపాదనతో సమస్యను ఎమ్మెల్యే బలరామకృష్ణ పరిష్కరించారు.తగిన సమయాన్ని వెచ్చించి తమ సమస్యలను విని సామరస్యంగా పరిష్కరించిన ఎమ్మెల్యే బలరామకృష్ణకి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే నన్నయ యూనివర్సిటీ అభివృద్ధిపై ఉద్యోగుల భద్రతపై ఎమ్మెల్యే బలరామకృష్ణ చేసిన పలు ప్రతిపాదనలను అమలు చేయడానికి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అంగీకరించారు..ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ముఖ్యులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లాలో 6 నెలల్లో నేరాలు 18 శాతం తగ్గాయి

**మచిలీపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
కృష్ణాజిల్లాలో నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ మెరుగైన ఫలితాలు సాధిస్తోందని కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. గురువారం మచిలీపట్నంలో ఎస్పీ అధ్యక్షతన అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న డీఎస్పీలు, సీఐలు సమావేశానికి హాజరయ్యారు.గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో నేరాల నమోదులో తగ్గుదల కనిపించిందని ఎస్పీ తెలిపారు. దర్యాప్తు, నిఘా, ముందస్తు చర్యలతో నేరాలను నియంత్రించగలిగామని చెప్పారు. జిల్లాలో మొత్తం నేరాలను 18 శాతం మేర తగ్గించగలిగామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలను 42 శాతం మేర తగ్గించామని తెలిపారు. అలాగే దొంగతనాల కేసులు 28 శాతం, ఎస్సీ, ఎస్టీ కేసులు 25 శాతం మేర తగ్గాయని వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్ర




ణలో జిల్లా ముందంజలో ఉందని, గత ఆరు నెలల్లో రోడ్డు ప్రమాద మరణాలను 30 శాతం మేర తగ్గించగలిగామనీ వెల్లడించారు.నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమావేశంలో ఎస్పీ సమీక్షించారు. ఇకపై కూడా నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

## హౌసింగ్ ఏఈ గా యడవల్లి వీర వెంకట్రావు

**తాడేపల్లిగూడెం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
తాడేపల్లిగూడెం హౌసింగ్ ఏఈ గా యడవల్లి వీర వెంకటరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. హౌసింగ్ ఏఈ గా పనిచేసిన ఆయనకు 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఉద్యోగ విరమణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రభుత్వం మళ్ళీ హౌసింగ్ శాఖలో ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పొడిగించడంతో మళ్లీ ఆయనకు ఏ.ఈ తాడేపల్లిగూడెంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం 62 సంవత్సరాల పదవి విరమణ వయస్సు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో తనకు మళ్లీ విధులు నిర్వహించే అవకాశం లభించిందని ఈ అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, తనకు అన్ని విధాలా సహకరిస్తూ వచ్చిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. హౌసింగ్ శాఖలో ప్రభుత్వం ఇచ్చే పథకాలను లబ్దిదారులకు సక్రమంగా లబ్ధిదారులకు చేరేలా తాను బాధ్యతల బాధ్యత తీసుకుంటారని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## రాజమండ్రిలో సినీ నటుడు స్వర్గీయ 'రేలంగి' కి ఘన నివాళి..!!

**రాజమహేంద్రవరం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
ప్రముఖ సినీ నటుడు స్వర్గీయ రేలంగి వెంకటరామయ్య 116 వ జయంతి వేడుకలు రాజమహేంద్రవరంలో గురు-వారం ఘనంగా నిర్వహించారు. అఖండ గోదావరి గట్టున ఉన్న 'రేలంగి' విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా కళా రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకురాలు అనసూరి పద్మల త, పలువురు వైఎస్ఆ ర్సిపి నాయకులు పాల్గొన్నారు .



# స్వయం సహాయక సంఘాలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్



**అమరావతి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** స్వయం సహాయక సంఘాల మహిళలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో ప్రశంసించారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సభ్యుల మరణం లేదా వలసల వల్ల ఒక సంఘంలో సభ్యుల సంఖ్య 10 కంటే తగ్గితే, ఆ సంఘాలు ఎంత బాగా పనిచేసినా తదుపరి రుణ సదుపాయం (రిపీట్ డోస్) పొందేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని ఈ క్రమంలోనే ఏపీ గ్రామీణ బ్యాంక్ తమ అంతర్గత ఉత్తర్వులు నెంబర్ 152 ద్వారా ప్రత్యేక సడలింపులు ప్రకటించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. అలాగే కొత్త మార్గదర్శకాల ప్రకారం కనీసం 8 మంది యాక్టివ్ సభ్యులు ఉన్న సంఘాలకు రిపీట్ డోస్ రుణం మంజూరు చేస్తారని అయితే సభ్యుల సంఖ్య తగ్గడానికి వలసలు లేదా మరణం మాత్రమే కారణమై ఉండడంతో పాటు అక్రమాలు లేకుండా.. పాత బకాయలు లేకుండా సక్రమమైన చెల్లింపులు ఉండాలని కూడా మంత్రి సూచించారు. అర్హత గల సంఘాలు ప్రత్యేక తీర్మానం మరియు బాధ్యతా పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. రుణ సడలింపు పొందిన సంఘాలు 6 నెలల వ్యవధిలో తమ సభ్యుల సంఖ్యను మరల కనీసం 10 మందికి పెంచుకోవాలని కూడా మంత్రి తెలిపారు. మహిళలకు ఇచ్చే రుణం ఒక ఆర్థికసాయం మాత్రమే కాదని వారి జీవన◌ోపాధి, స్వయం ఉపాధికి, మహిళల ఆర్థిక సాధికారతకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదే రీతిలో స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ, రాష్ట్రంలో ఉన్న ఇతర బ్యాంకులు కూడా ముందుకు వచ్చి, మంచి రికార్డు ఉన్న స్వయం సహాయక సంఘాలకు 10 మంది నిబంధనను సడలించి, సులభంగా రుణ పునరుద్ధరణ సహాయం అందించాలని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలి

## - పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత సమీక్ష సమావేశం



**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రొద్దం మండల ముఖ్య నాయకులు, మండల అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, త్వరలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశించారు.మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ లో వచ్చిన క్లెయిమ్‌లు అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేస్తాం



**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** నేటి శుభోదయ అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) – 2026పై జిల్లా కలెక్టర్లు & జిల్లా ఎన్నికల అధికారులతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా క్లెయిమ్‌లు అభ్యంతరాలకు సంబంధించి ఈనెల ఇప్పటివరకు సుమారు 3,400 దరఖాస్తులు రాగా, వాటిని నిశితంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు ప్రతి నియోజకవర్గానికి రోజుకు 1,000 చొప్పున, అనంతపురం అర్బన్ పరిధిలో రోజుకు సుమారు 2,500 విచారణలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ రాబోయే ఐదారు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఏఈఆర్ఓ లకు సహకరించడానికి డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయించాలని లేదా కనీసం ఒక నెల రోజుల పాటు అదనపు సిబ్బందిని అందించాలని ఉన్నతాధికారులను కోరడం జరిగిందన్నారు. స్పెషల్ క్యాంపైన్ డేస్ కు తగిన విస్తృత ప్రచారం కల్పిస్తూ, కేటాయించిన 4 రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనున్నామన్నారు. ఎన్ జి ఎస్ పి పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ద్వారా సమన్వయం చేసుకుంటూ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.ప్రస్తుతం ఎలాంటి ఇతర సాంకేతిక లేదా నిర్వహణ సమస్యలు లేవన్నారు.

# ప్రజలందరిపై విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి - గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రజలందరిపై విఘ్నాలు తొలగించే శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. స్వామివారి ఆశీస్సులతో ఈ ఏడాది గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగాలన్నారు.గుడివాడ పట్టణంలోని ప్రసిద్ధ మెయిన్‌రోడ్డులో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ఈ ఏడాది గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. గుడివాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలందరిపై ప్రథమ పూజ్యుడైన గణపతి స్వామివారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.గుడివాడ నియోజకవర్గంలో జరిగే గణపతి నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు నా సంపూర్ణ సహకారం ఉంటుందనీ ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాస్, విక్కుర్తి పోతురాజు, ముళ్ళపూడి రమణమూర్తి, వీరమాచనేని శైలజ, దేవస్థాన సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో విద్యుత్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష



**గుడివాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా అనేక చర్యలు విజయవంతంగా తీసుకుంటున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్యుత్ వ్యవస్థలో కూటమి ప్రభుత్వంలో వచ్చిన మార్పులను ప్రజలందరూ గుర్తించాలని కోరారు.గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో సమీక్ష నిర్వహించారు. గురువారం ప్రజా వేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. గుడివాడ పట్టణంతో పాటు గ్రామాల్లో గత రెండు నెలలుగా నెలకొన్న లో వోల్టేజీ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు, మరమ్మతులు చేసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.ప్రజా దర్బార్‌తో పాటు నియోజకవర్గంలో తన పర్యటనల సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.గత సమావేశంలో సూచించిన సమస్యల్లో 90 శాతానికి పైగా పరిష్కారం కావడంపై ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే గుడివాడ విద్యుత్ ఫీడ్‌బ్యాక్ ఒక శాతం మెరుగ్గా ఉందని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.నియోజకవర్గంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త విద్యుత్ ఫీడర్ల ఏర్పాటుపై విద్యుత్ శాఖ సీఎండీ పుల్లారెడ్డితో ఎమ్మెల్యే రాము ఫోన్‌లో మాట్లాడారు. ఇప్పటికే విద్యుత్ సమస్యలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎండీకి తెలిపారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గుడివాడ నియోజకవర్గంలో రూ.14 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాము తెలిపారు. మరో రూ.11 కోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని,మరో రూ.1.52 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.నందివాడ మండలంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని విద్యుత్ సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ వ్యవస్థలు సరిగా లేని గ్రామాల్లో నూతన లైన్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గుడివాడ పట్టణం, ఇతర గ్రామాల్లో అధిక లోడ్ ఉన్న ప్రాంతాల్లో ఫీడర్ల బైఫర్కేషన్, అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు ఆక్వా రంగానికి విద్యుత్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఇంకా చేయాల్సిన విద్యుత్ పనులన్నీ పూర్తి చేస్తామని ఆర్థిక పరిస్థితుల కారణంగా కొన్ని పనుల్లో కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు. గతానికి, ఇప్పటికీ విద్యుత్ వ్యవస్థలో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు.సమీక్ష సమావేశంలో ఎలక్ట్రికల్ డీ.ఈ జి.బి శ్రీనివాసరావు, టౌన్ ఎలక్ట్రికల్ ఏ.డి బాపిరాజు, గుడ్లవల్లే ఏ.డి కిరణ్, ఎలక్ట్రికల్ ఎ .ఇ లు ఉష, బ్రహ్మానందరావు, కుమార్, సూర్య ప్రకాష్, శ్యామల, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పరిగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.86.40 లక్షల సీఎఫ్‌జీ నిధులు

**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంపరిగి మండలం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి గణనీయమైన ఆర్థిక సహాయం మంజూరైంది. ఆలయ పునర్నిర్మాణ పనులకు మొత్తం రూ.1.08 కోట్ల అంచనా వ్యయంలో భాగంగా రూ.86.40 లక్షల సీఎఫ్‌జీ నిధులను మంజూరు చేస్తూ ఎండోమెంట్స్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులు మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత కి పరిగి మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పరిగి మండలంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక



ప్రాధాన్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత సహకారం అందించాలని వారు కోరారు.ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల భక్తులు, ఆలయ అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ లు నాణ్యవంతంగా ఉండాలి

## - డిఎంహెచ్వో డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు



**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** గ్రామీణ ప్రాంతాల్లోని విలేజ్ హెల్త్ క్లినిక్ , ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నాణ్యత పరంగా ప్రజలు మెచ్చే విధంగా, జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెల్త్ క్లినిక్ లో పనిచేస్తున్న 75 మంది ఎంఎల్ హెచ్ పి , ఏఎన్ఎం లకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ సర్టిఫికెట్ లో 95% పైగా మార్కులు సాధించే విధంగా ఆరోగ్య కేంద్రాలు తీర్చిదిద్దాలని జిల్లా వైద్యాధికారి కోరారు. 'జాతీయ నాణ్యత హామీ . నాణ్యతా ప్రమాణాలు, అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అమలు పరచాలని శిక్షకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ జిల్లా మేనేజర్లు స్టీఫెన్ పాల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం విమానాశ్రయం నుంచి వారణాసి, కోల్‌కతాకు ఇండిగో నూతన విమాన సర్వీసుల ప్రారంభం

**గన్నవరం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వారణాసి, కోల్‌కతా నగరాలకు ఇండిగో నూతన విమాన సర్వీసులను ప్రారంభించింది. ఈ సర్వీసులను ఢిల్లీ నుంచి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వర్చువల్‌గా ప్రారంభించారు. గన్నవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విమాన సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారణాసి తొలి విమాన సర్వీసుకే సుమారు 130 మంది ప్రయాణికులు బుక్ చేసుకోవడం విజయవాడకు ఉన్న విమానయాన సామర్థ్యాన్ని చాటుతుందన్నారు. శబరిమల యాత్రికుల సౌకర్యార్థం విజయవాడ నుంచి కొచ్చిన్‌కు నేరుగా విమాన సర్వీసు ప్రారంభించాలని ఇండిగో ప్రతినిధులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ ఏడాదిలోనే గన్నవరం విమానాశ్రయం నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి మరిన్ని నగరాలకు విమాన అనుసంధానం కల్పించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. వారణాసికి నేరుగా విమాన సర్వీసు ప్రారంభించడం వల్ల భక్తులకు ప్రయాణ సమయం, ఖర్చు తగ్గి మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలకు చెందిన అనేక మంది ఎన్ఆర్ఐలు విదేశాల్లో నివసిస్తున్న



నేపథ్యంలో గన్నవరం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు కూడా ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ కనెక్టివిటీ ఏర్పడితే ఈ ప్రాంత అభివృద్ధికి అది గేమ్‌చేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఇండిగో సంస్థ షెడ్యూల్ ప్రకారం వారణాసి నుంచి మధ్యాహ్నం 3.55 గంటలకు బయలుదేరే విమానం సాయంత్రం 5.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 6.20 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి రాత్రి 8.15 గంటలకు వారణాసి చేరుకుంటుంది. వారానికి మూడు రోజుల పాటు ఈ సర్వీసులు నడవనున్నాయి. అదే విమానం వారణాసి–కోల్‌కతా మార్గంలో కూడా సేవలు అందించనుంది. టికెట్ ధరలు సుమారు రూ.6,500 నుంచి రూ.8,000 మధ్య ఉండనున్నట్లు ఇండిగో సంస్థ వెల్లడించింది. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ రామ చారి,ఇండిగో స్టేషన్ మేనేజర్ కౌశిక్ విశాల్ , ఇండిగో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనలో మృతి చెందిన మునేశ్వరరావు కుటుంబానికి టీడీపీ అండ..!!



**రాజమహేంద్రవరం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన గెడ్డం మునేశ్వరరావు ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా మృతి చెందడం బాధాకరమని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రూడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు.మునేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి, వారి కష్టకాలంలో టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం పార్టీ బాధ్యతగా భావిస్తున్నామని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు.కార్యకర్తలు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని, మునేశ్వరరావు కుటుంబానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే టీడీపీ ప్రభుత్వ, పార్టీ నాయకత్వం లక్ష్యమని బొడ్డు పేర్కొన్నారు.

# కోరుకొండ మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ సారథ్యంలో విద్యార్థులతో భారీ స్థాయిలో 'తిరంగా ర్యాలీ'..

**కోరుకొండ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ ఇంటిపై త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున విద్యార్థులు, పౌరులతోతిరంగా ర్యాలీ నిర్వహించారు. కోరుకొండ మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ సారథ్యంలో ముందుగా స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలేజీ విద్యార్థులు, పౌరులు, గ్రామస్తులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు




భాగస్వామ్యంతో స్వామివారి ఆలయం వద్ద నుంచి కోరుకొండ బస్ స్టాండ్ వరకూ జాతీయ జెండాలను చేత పట్టుకొని భారీ ఎత్తున ప్రదర్శన చేపట్టారు. బీజేపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి నీరుకొండ వీరన్న చౌదరి, అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ ప్రధాన రోడ్లు మీదుగా విజయవంతంగా కొనసాగింది. బీజేపీ నాయకులు, ఎన్డీయే కూటమి నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మాచర్ల కెజిబివి విద్యార్థినులు

**అమరావతి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న అమరావతి ఛాంపియన్స్ క్రీడాపోటీల్లో జిల్లాస్థాయిలో మాచర్ల కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్టస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నరసరావు పేట లో జరిగిన జిల్లాసాయి పోటీల్లో అండర్ 17 కేటగిరీలో మధు శ్రీ అను విద్యార్థిని కబడ్డీ విభాగంలో రాణించి ప్రధమ



స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకుఅదేవిధంగా అండర్ 23 కేటగిరీలో దుర్గా బాయి అను విద్యార్థిని కబడ్డీ నందు రాణించి జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెజిబివి ప్రిన్సిపాల్ జి కవిత తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మధు శ్రీ , దుర్గా బాయిలను అదేవిధంగా పిఇటి నీలా బాయి ను ప్రిన్సిపాల్ జి కవిత. సిబ్బంది అభినందించారు.

# లిక్విడ్ గంజాయి కేసులో ఫార్వర్డ్ లింక్ ముద్దాయి అరెస్ట్..!!

**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ డ్రా శంకబ్రత బాగ్చి ఐపీస్ ఆదేశాలతో భీమిలి పోలీసులు లిక్విడ్ గంజాయి సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించారు.మూడు రోజుల క్రితం జొన్నాడ టోల్‌గేట్ వద్ద లిక్విడ్ గంజాయి ముద్దాయిలను అరెస్ట్ చేసిన భీమిలి పోలీసులు, 24 గంటల్లోపే బ్యాక్ వార్డు లింక్ అయిన పాంగి ని ఒడిస్సా రాష్ట్రం, బలిగూడ జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు.అదేవిధంగా 48 గంటల్లో ఫార్వర్డ్ లింక్ అయిన విజయవాడకు చెందిన రాము ని అరెస్ట్ చేశారు. నిందితుడు రాము విజయవాడలోని విద్యార్థులకు మరియు అలవాటున్న వారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా విడగొట్టి గంజాయిని విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.గంజాయి సరఫరా పై ఉక్కుపాదం మోపుతున్నామని భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి భీమిలి ఏరియాలో ఎక్కడైనా



గంజాయి అమ్మకం, నిల్వ లేదా వినియోగం జరుగుతున్నా వెంటనే సి.ఐ సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.ఈ విజయవంతమైన ఆపరేషన్ కి సీపీ భీమిలి పోలీసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడి వర్కర్స్ కు శిక్షణ



**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్డులో ఉన్ననేతాజీ మున్సిపల్ స్కూల్ నందు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ అంగన్వాడి వర్కర్స్ అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ లో భాగంగా గవర్నమెంట్ టీచర్స్ పవన్ కుమార్ ,సోమశేఖర్ జయప్రకాష్ , సూపర్వైజర్లు, విజయలక్ష్మి , హేమలత,ఏస్ హేమలత ప్రీ స్కూల్ కి పిల్లవాణ్ణి ఎలా సంసిద్ధత చేయాలి పాఠ్య ప్రణాళి కను ఏ విధంగా రూపొందించుకోవాలి ఆట పాటలతో విద్యను ఏ విధంగా బోధించాలి స్కూల్ వాతావరణం ఏ విధంగా ఉంచుకోవాలి విద్య బోధనలో మెలకువలను స్క్రీనింగ్ ద్వారా ఆఫ్ లైన్ ద్వారా బోధించారు. ఇలాంటి మంచి ట్రైనింగ్స్ ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు సన్నాహాలు.. మాచర్లలో భారీ ర్యాలీ



**మాచర్ల, ఆగస్టు 13, నేటి శుభోదయ :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ రోజు అనగా గురువారం న పార్క్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగం గా మునిసిపల్ కమీషనర్ డి. వేణు బాబు, డి .ఇ రాములు నాయక్ , ఎ . ఇ రాఘవేంద్ర , స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, ప్రతిభ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు యాజమాన్యం తదితరులు ర్యాలీ పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతంగా నిర్వహించడం జరిగింది.

# నషా ముక్త్ భారత్‌పై విద్యార్థులకు అవగాహన..!



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం 12-08-2026న గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సీబీ ఐటీ కు చెందిన ఐ ఆర్ ఎస్ అధికారి రిత్విక్, సీబీసీ అధికారి రామమూర్తి, ఎంవీపీ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ వి. భావ్య పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం మరియు సమాజంపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, విక్రయం మరియు సరఫరాను అరికట్టడంలో యువత బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు.

# డీఎస్సీ అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి..??



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** 13 విశాఖ మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బి.ఎస్. కృష్ణ (ఆల్ఫా కృష్ణ) ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగుల సమస్యలు, విద్యార్థుల సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేస్తున్న వారిపై ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించి అణచి వేతకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి తప్పు జరగలేదని ప్రభుత్వం భావిస్తే, న్యాయ విచారణకు ఎందుకు వెనుకా డుతోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారు తన ప్రభుత్వంపై, తన కుటుంబ సభ్యులపై ఎలాంటి ఆరోపణలు లేవని భావిస్తే, స్వతంత్ర విచారణకు అవకాశం కల్పించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. "తప్పు జరగలేదని మీరు నమ్ముతున్నప్పుడు విచా రణకు ఎందుకు భయపడుతున్నారు? విచారణ ద్వారా నిజానిజాలు బయటకు వస్తాయి. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని బి.ఎస్. కృష్ణ అన్నారు. గతంలో కూడా ప్రభుత్వంలో ఉన్న మంత్రులపై ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో నైతిక బాధ్యత వహించి రాజీనామాలు చేసిన ఉదాహరణలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రస్తుతం తీవ్రమైన ఆరోప ణలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలపై కొందరు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వా మ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష పార్టీలను, విద్యార్థి సంఘాలను, యువజన సంఘాలను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని స్పష్టం చేశారు. ప్రజా సమ స్యలకు పరిష్కారం చూపాల్సింది ప్రభుత్వం కానీ, ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాదని అన్నారు. రాజమం డ్రిలో ఒక వైద్యుడి మృతికి సంబంధించిన ఘటనపై కూడా ప్రభుత్వం సమగ్రంగా స్పందించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు పారదర్శకంగా దర్యాప్తు చేసి ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యో గులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ఆక్వా రైతులు సహా అనేక వర్గాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయని బి.ఎస్. కృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం ప్రజల సమస్యలను విస్మరించడమేనని విమర్శించారు. ఆక్వా రైతుల సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇతర ప్రజా సంఘాలతో కలిసి కూడా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. డీఎస్సీ అక్రమాలపై సమగ్ర, స్వతంత్ర న్యాయ విచారణకు ప్రభుత్వం వెంటనే అంగీకరించాలని, శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు, నిరుద్యో గులు, పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసు అణచివే తను నిలిపివేయాలని బి.ఎస్. కృష్ణ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటానికి పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తాయని, ప్రజల పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ మంచిని ప్రతి ఇంటికీ ప్రచారం చేయాలి ..!



**రెంటచింతల, ఆగస్టు 13, నేటి శుభోదయ :** కూటమి ప్రభుత్వ అందిస్తున్న మంచిని ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూటమి పార్టీల శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం స్థానిక తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రజారంజక పాలన అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి,అన్ని వర్గాలకు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను అందరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు చపారపు అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు గొంటు సుమంత్ రెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి, శోంఠిరెడ్డి నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, ప్రభురాజు, అల్లం బ్రహ్మారెడ్డి, పొట్ల సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై కొత్త భద్రతా సంస్కరణలు



**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తుల భద్రతను మరింత మెరుగుపర చడానికి, అలాగే సులభతర దర్శనం కల్పించేందుకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో శీనా నాయక్ పలు సంస్కరణలను చేపట్టారు.ప్రస్తుతం ఉన్న రద్దీ నిర్వహణ విధానాలను పరిశీలించిన తర్వాత, భక్తులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉచిత దర్శనం కల్పించేందుకు గాను, భక్తులను తనిఖీ చేయడానికి ప్రధాన స్కానింగ్ పాయింట్ వద్ద భద్రతా గేటును ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం లోకి మొబైల్ ఫోన్లను తీసుకురావడాన్ని నిషేధించారు. కొత్త సెక్యూరిటీ చెక్ పాయింట్ వద్ద హోంగార్డులు, అజైల్ (Agile) సెక్యూరిటీ సిబ్బంది భద్రతను మరింత కఠినతరం చేయాలని ఈవో ఆదేశించారు. స్కానింగ్ గేటు దాటి ఒక్క మొబైల్ ఫోన్ కూడా లోపలికి వెళ్లకుండా సిబ్బంది గట్టిగా పర్యవేక్షిస్తారు. భక్తులందరూ క్యూ లైన్లలోకి ప్రవేశించే ముందే తమ మొబైల్ ఫోన్లను ఆలయం కేటాయించిన కౌంటర్లలో తప్పనిసరిగా డిపాజిట్ చేయవలసి ఉంటుంది.భక్తుల రద్దీని అదుపు చేయడానికి, ప్రతి ఒక్కరికీ ఉచిత దర్శనం సాఫీగా సాగేందుకు,దర్శన లైన్ల క్రమబద్ధీక రణ,దర్శన టికెట్ల జారీ కౌంటర్లు,ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ కౌంటర్లు,భక్తులు ప్రవేశ ద్వారం నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా, నేరుగా అమ్మవారి దర్శనానికి వెళ్లేలా ఈ కౌంటర్లను వేరే చోటుకు మార్చారు.ఆలయ యంత్రాంగం ప్రవేశపెట్టిన ఈ కొత్త నిబంధనలకు భక్తులందరూ సహక రించాలని ఈవో కోరారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలు..

**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలని, ప్రజా చైతన్య వేదికలని జిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో పద్మ ఎస్.ఆర్ రంగనాథన్ 135వ, జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ–గ్రంథాలయాలను ఒక క్రమబద్ధంగా తీర్చిదిద్దిన ఘనత రంగనాథన్ కు దక్కుతుందని, అందుకే ఆయనను "గ్రంథాలయ శాస్త్ర పిత" అని అంటారని అన్నారు. గ్రంథాలయ నిర్వహణకు, గ్రంథాలయ ఉద్యమానికి ఆయన చేసిన సేవ మరువలేనిదని అన్నారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ – గ్రంథాలయంలో ఉండే ఐదు సూత్రాలను రంగనాథన్ ప్రతిపాదించారని, తన జీవితాన్ని విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి అంకితం చేశారని అన్నారు. సమావేశంలో గ్రంథాలయాధికారి



వి.అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయదేవి ప్రసంగించారు. కార్యక్రమంలో శ్రీ జె. ఆదినారాయణ, శ్రీమతి పరమేశ్వరి, ఆశ, నవీన్, సుదీక్ష ,స్థానిక విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. తొలుత అంతా డాక్టర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉత్తమ సేవలకు గాను గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ ను సత్కరించారు.

# ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు–2026 ప్రకారం వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి సంబంధిత రంగుల బుట్టల్లో వేసేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల వేర్పాటుపై ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాల నిర్వహణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. వ్యర్థాలను కేవలం తొలగించడమే కాకుండా, వాటి నుంచి సంపద సృష్టించే విధంగా "వేస్ట్ టు వెల్త్" విధానంలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజలు కూడా వ్యర్థాలను



మూల స్థాయిలోనే వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించడం ద్వారా నగర పారిశుధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ బి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ గోపాల్ నాయక్, జిందాల్ డీజీఎం ఆనంద్ రెడ్డి, పాల్గొన్నారు.

# అపోహలు వీడండి, అవయవదానం చేయండి

## అవయవదానంపై అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
అవయవదానంపై ఉన్న అపోహలు, మూఢ నమ్మకాలను వీడి అవకాశమున్నవారు అవయవదానం చేయాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించారు.గురువారం సాయంత్రం తూర్పులోని 3వ డివిజన్‌లో ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా 'వాక్‌థాన్' జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. శరీరంలోని అవయవాలను దానం చేయాలనే ఆలోచన ప్రజలలో కలిగించేందుకు ఈ వాక్‌థాన్ నిర్వహిస్తున్నారన్నారు. అవయవ దానం చేయడం వల్ల కొంత మందికి జీవనాన్ని పొడిగించవచ్చని వివరించారు. అవయవ దానంపై ఉన్న అపోహాలను తొలగించడానికి ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. అవయవదానం చేయడం మన ధర్మమని చెప్పారు. బ్రెయిన్ డెడ్ అయి మరణించిన వారి శరీరంలోని అన్ని అవయవాలను అమర్చడం ద్వారా మరి కొంతమందికి పునర్జన్మను అందివచ్చునని గద్దె చెప్పారు.ఆయుష్ లోని డాక్టర్ రమేష్ మాట్లాడుతూ అవయవదానం చేయాలని చెప్పడమే కాకుండా అవయవాలు పాడైన వ్యక్తులకు ధైర్యం చెప్పడానికి కూడా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామని చెప్పారు. బంధువులు, స్నేహితుల్లో




ఎవరైనా చనిపోతే అవయవదానం చేసే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మంది రిజిస్టర్డ్ ఆర్గాన్ డోనర్స్ ఉంటారని చెప్పారు. కాని మన దేశంలో రిజిస్టర్డ్ ఆర్గాన్ డోనర్స్ చాలా తక్కువ మంది ఉన్నారన్నారు. మన దేశంలో అపోహలు, మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉంటాయని, అవయవదానంపై ఉన్న మూడ నమ్మకాలను తొలగించుకుని అవయవాలను దానం చేయాలని సూచించారు. మరణించిన ఒక వ్యక్తి శరీరంలోని అవయవాలను 9 మందికి అమర్చవచ్చునని తెలిపారు. మన దేశంలో వేలాది మంది అవయవ దానం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమములో గద్దె రమేష్, డాక్టర్ యార్లగడ్డ రమేష్ బాబు, డాక్టర్ పి.శ్రీమన్నారాయణ, డాక్టర్ చక్రపాణి, డాక్టర్ కె.ఎల్.వి.ప్రసాద్, జయలక్ష్మి , టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,పార్టీ కార్యకర్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వడ్డీ

**తాడేపల్లిగూడెం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
తాడేపల్లిగూడెం 13వ వార్డు శివాలయం వీధికి చెందిన వైసీపీ కార్యకర్త గొడవ విజయకుమార్ అకాల మరణం చెందారని విషయం తెలిసి తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ వడ్డీ రఘురామ నాయుడు గురువారం గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు నన్ను నమ్ముకుని ఉన్నారని వాళ్ళని కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత నాదని ఆయన ధైర్యం చెప్పారు. "వైసీపీలో చేరికలు". తాడేపల్లిగూడెం రూరల్ మండలం పడాల గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు సుమారు 100 మంది వైసిపి నాయకులు గారపాటి నానాజీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ వడ్డీ రఘురాం నాయుడు కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన తరువాత పార్టీలో జోష్ వచ్చిందని కార్యకర్తలో నూతన ఉత్తేజం వచ్చిందని అందుచేత



కార్యకర్తలు వైసీపీలో జాయిన్ అవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీకి కంకణ బద్ధులమై పనిచేస్తామని వైసిపిలో చేరిన కార్యకర్తలు అందరూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుండుమోగుల బలుసులు,కలిశెట్టి తాతారావు, తానేటి అజయ్, లంకా రాజశేఖర్, వైసీపీ అభిమానులు, ఆయా వార్డు ఇన్చార్జిలు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పార్కుల నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలి



**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏపీఐఐసీ కాలనీలోని పార్కును సందర్శించి, అక్కడి సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పార్కుల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రజలకు కేవలం ఆహ్లాదం అందించడమే కాకుండా, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పార్కుల నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కమిషనర్ సూచించారు. పార్కులను తమ సొంత ఆస్తులుగా భావించి పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా పరిరక్షించడంతో పాటు, వాటి అభివృద్ధి, నిర్వహణకు తమ సమయాన్ని కేటాయించాలని కోరారు. ప్రజల సహకారంతో పార్కులను మరింత ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరమైన వాతావరణానికి కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

# సీడ్ యాక్సిస్ రోడ్డు ద్వారా సులభంగా, వేగంగా అమరావతికి చేరుకోవచ్చు టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత పాటిస్తూ రాష్ట్రానికి చక్కటి పాలన అందిస్తున్న విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.గురువారం ఉదయం తూర్పులోని 19వ డివిజన్‌లో టిడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి సమతుల్యత పాటిస్తూ ప్రజలు మెచ్చేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అందరూ మెచ్చేలా రాష్ట్ర రాజధాని అమరావతిని చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే సీడ్ యాక్సిస్ రోడ్డును, బకింగ్‌హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిని, కొండవీటి వాగుపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు. రాజధాని అమరావతిలోకి రాకపోకలను మరింత వేగవంతం, సులభతరం చేసేందుకు సీడ్ యాక్సిస్ రోడ్డు, బ్రిడ్జిలు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించారు. వైఎస్.జగన్ హయాంలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధిని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకున్న పాలనానుభవం, సమర్థత, విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నారని గద్దె వివరించారు. వైఎస్.జగన్ హయాంలో అప్పులు చేయడంలో రాష్ట్రం ముందు ఉండేదని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిలో ముందు ఉంటోందని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబునాయుడికి రాష్ట్ర ప్రజలు అంతా మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గద్దె కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,సాయి ప్రసాద్, ఎస్.ఫిరోజ్, పేరేపి ఈశ్వర్, దున్న ఏసురత్నం, ఎండీ ఖలీల్ అఫ్సర్, ఎండీ.హుస్సేన్, సిరాజ్, కోటి, పరిశిపోగు విజయ్, శాంతికుమారి, నామాల జ్యోతి, శాయమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ

శుక్రవారం | హైదరాబాద్
14 - 08 - 2026
www.netisubhodaya.com



# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సేవలో మాజీ మంత్రి వెలంపల్లి



**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని గురువారం మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు మెట్టు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించిన అమ్మవారి జాతర మహోత్సవంలో వెలంపల్లి పాల్గొన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన..!




**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు,గురువారం సుజాతనగర్‌లోని నవోదయ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం మరియు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ విభూషణ్‌రావు నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలను విద్యార్థులకు వివరించారు. యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రస్తుత కాలంలో యువతపై సోషల్ మీడియా చూపుతున్న ప్రభావం, దాని వల్ల కలిగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా ముఖ్యమైన సమాచారాన్ని పంచుకోరాదని సూచించారు."మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి – సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించండి – మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోండి" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని పోలీసుల సూచనలు, అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. యువతను సన్మార్గంలో నడిపిస్తూ, మాదకద్రవ్య రహిత సమాజం మరియు సురక్షితమైన డిజిటల్ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు.

# వికసిత్ భారత్ యువతతోనే సాధ్యం..!!






**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలంటే, యువత దేశ సామాజిక– ఆర్థిక– రాజకీయ రంగాలలో కీలక పాత్ర వహించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ విభాగపు డీన్ ఆచార్య ఎస్. హరినాథ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 80 వ, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీల ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ– యువత తమ నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, ఆరోగ్యవంతమైన అలవాట్లను ఏర్పరచుకోవాలని అన్నారు. ప్రారంభ సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి , ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యాపకులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ సౌజన్య, శ్రీ మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం" డిజిటల్ ఇండియా– అవకాశాలు మరియు సవాళ్లు" అనే అంశంపై వ్యాసరచన పోటీని, "వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్ర" అనే అంశంపై వక్తృత్వ పోటీని నిర్వహించారు. ఈ పోటీలలో 80 మందికి పైగా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థులను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ అభినందించారు.

# రాంకి ల్యాండ్ ఫీల్ చర్యలు నిలుపుదల చేయాలి..!!




**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** పరవాడ. ఫార్మాసిటీని అనుకొని ఉన్న తాడి గ్రామాన్ని వెంటనే సురక్ష ప్రాంతానికి తరలించాలని, రాంకీ యాజమాన్యం 116 సర్వే నెంబర్లు తాడి గ్రామాన్ని ఆనుకొని మరో ల్యాండ్ ఫిల్ పెట్టి మరింత కాలుష్యాన్ని పెంచొద్దని డిమాండ్ చేస్తూ తాడి కాలనీలో నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ తాడి గ్రామాన్ని ఆనుకొని 116 సర్వే నెంబర్ల జీవో నెంబర్ 13, 14 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి ల్యాండ్ ఫిల్ పెట్టడానికి అనుమతులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం రాంకీ యాజమాన్యానికి అండగా నిలుస్తుందని అన్నారు. గ్రామాన్ని తరలించడానికి జీవో ఇవ్వడం చేతకాని ప్రభుత్వం కార్పొరేట్ సంస్థకి ఆగమేఘాలపై జీవో జారీ చేసి స్వామి భక్తిని సాటుకుందని అన్నారు. వెంటనే తాడి గ్రామాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ ఫీల్ పనులు మొదలెడితే భారీ ఎత్తున ప్రజా పోరాటం తప్పదని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే బాలమ్మ, లక్ష్మి , అప్పల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ..!!



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** 13 గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిజెపి గాజువాక అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కేవిఎస్ఆర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సేవా సంస్థ ద్వారా తమ శక్తి మేరకు కష్టాల్లో ఉన్నవారికి పేద విద్యార్థులకు సహాయం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాజపా నాయకులు గూటూరు శంకరరావు, కట్టా పద్మ,బొత్స జగదీష్, ముసలయ్య, రంగనాయకులు, కృష్ణారెడ్డి, ఈశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ - వారణాసి - కోల్ కతా నూతన సర్వీస్ ప్రారంభం

**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** కృష్ణాజిల్లా గన్నవరం లోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం లో విజయవాడ– వారణాసి– కోల్ కతా నూతన ఫ్లైట్ సర్వీస్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి ఎంపీ వల్లభనేని బాలశౌరి వర్చువల్ గా పాల్గొన్నారు ప్రత్యక్షంగా ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారణాసి ఫ్లైట్ తొలిగా టికెట్ రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుడికి ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వెంకట్రావు టికెట్ ను అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతు గురువారం విజయవాడ వారణాసి కోల్ కతా నూతన ఫ్లైట్ సర్వీస్ ను ఇండిగో వారి సహకారంతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. వారణాసి ఫ్లైట్ ప్రారంభించిన తొలి రోజే సుమారుగా 130 మంది ప్రయాణికుల తో ఫ్లైట్ బయలుదేరుతుంది అంటే విజయవాడకు ఉన్న సామర్థ్యం ఏంటో అర్థం అవుతునే ఉందన్నారు. త్వరలో కొచ్చిన్ కు కూడా ఫ్లైట్ వేయాలని కేంద్ర మంత్రిని ఇప్పటికే కోరినట్లు తెలియజేశారు. శబరిమల యాత్ర ప్రారంభానికి ముందే ఈ ఫ్లైట్ సర్వీస్ ప్రారంభించినట్లయితే భక్తులకు ఎంతో సౌకర్యార్థకంగా ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి ఎక్కువ మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్తారు కాబట్టి ఈ సర్వీస్ ను త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు దీనికి ఇండిగో వారి సహకారం కూడా కోరినట్లు తెలుపుతూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం కొచ్చిన్ ఫ్లైట్ పట్ల సంతృప్తికరంగా ఉన్నారని ఎంపీ తెలియజేశారు.అదేవిధంగా ఈ సంవత్సరం లోనే నూతన టెర్మినల్ భవనాన్ని అత్యంత వైభవంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తిచేసి ప్రారంభిస్తామని తెలియజేశారు ఈ టెర్మినల్ ప్రారంభం అయితే మరిన్ని ఫ్లైట్ కనెక్టివిటీస్ మరిన్ని ప్రాంతాలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి మరిన్ని ఫ్లైట్స్ను అందిస్తూ ఏర్పోర్ట్ను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సర్వీసులు రావడం ద్వారా వాణిజ్య విద్య ఉద్యోగ అవకాశాలు మరింతగా మెరుగుపడే అవకాశం ఉందని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ కె రామాచారి, ఇండిగో స్టేషన్ మేనేజర్ కౌశిక్ విశాల్, ఎయిర్పోర్ట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## దక్షణ వైసీపీ ఆధ్వర్యంలో 14న విశాఖ వాటర్ సమస్యపై ఆందోళన..

**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** విశాఖలో ముఖ్యంగా పాత పట్టణం ఎదుర్కొంటున్న నీటి సమస్యపై ఈనెల 14వ తేదీ 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఆశీలమెట్ట కార్యాలయంలో గురువారం దక్షిణ నియోజకవర్గం వైయస్ఆర్సీపీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ వార్డు అధ్యక్షులకు ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ పలు సూచనలు సలహాలు తెలిపారు. అత్యధిక పేదలు ఉన్న దక్షిణ నియోజకవర్గంలో నీటి ఎద్దడితో గత కొద్ది నెలలుగా మహిళలు సమస్య ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. త్రాగునీటి పైపులు పూర్తిగా కలుషితమైనప్పటికీ అధికారులు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పుడు కనీసం ఆ మురికి నీరు కూడా రాకుండా పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఈ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా జగదాంబ జంక్షన్ లో మహిళలతో వినూత్న నిరసన చేపట్టనున్నట్లు వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికైనా విశాఖలో ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించకపోతే వైయస్సార్సీపి తీవ్ర పోరాటం చెయ్యక తప్పదని హెచ్చరించారు. ఇతర దేశాలు రాష్ట్రాలు తరిమికొట్టిన డేటా సెంటర్ లాంటివి ఈ బురిడీ చంద్రబాబు విశాఖకు తీసుకువచ్చి లక్షల ఎకరాలు సింహాచలం దేవస్థానం భూములు మింగేస్తున్నారు అన్నారు. ప్రారంభంలోనే విశాఖ నీటి సమస్య ఎదుర్కొంటే ఇక భవిష్యత్తు ప్రజల పరిస్థితి అంధకారమేనని వాసుపల్లి గణేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రజా వ్యతిరేక విధానాలు పాలిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే నూకలు చెల్లితాయని అన్నారు. నారా చంద్రబాబు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం తీరుతో ప్రజల విస్తు పోయారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసడెంట్స్ నీలపు సర్వేశ్వరరెడ్డి, దస్మాంతుల మాణిక్యాల రావు, ఆలుపన కనక రెడ్డి, మహమ్మద్ షకీల్, గురజారపు రవి, భీశెట్టి ప్రసాద్, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆదివిష్ణు, జిల్లా ఆర్ టీ ఐ ప్రెసిడెంట్ వడ్డది దిలీప్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,స్టేట్ సంస్కృత విభాగం సెక్రెటరీ సాగర్, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ చోడిపల్లి శివ, జిల్లా స్టూడెంట్ విభాగం సెక్రెటరీ పిలక మోహన్, సౌత్ బీసీ సెల్ ప్రెసిడెంట్ బొండాడ వెంకటరావు, సౌత్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ రాజా పాత్రుడు, సౌత్ వికలాంగుల విభాగం అధ్యక్షులు గరికిన చంద్ర శేఖర్,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, కొణతాల కృష్ణవేణి, మహమ్మద్ అనీష్, విజయ్ నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

## మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## యువ నాయకులు గౌతమ్ జూలకంటి..!



**దుర్గి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి ఉద్ఘాటించ్చారు. గురువారం మండల పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగ్ ర్యాలీలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. స్థానిక మత్స్యకారులతో కలిసి జాతీయ జెండాను చేతబూని తీరంలో పడవల్లో తిరంగ్ ర్యాలీ చేపట్టారు. విజన్ – 2047 లో భాగంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా గౌతమ్ కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ప్రసాద్, ఎంపీడీఓ ప్రసాదరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఎంపీపీ యోచురి సాయి శంకర్, గోగుల వెంకట్రామిరెడ్డి యాగంటి నరేష్, కందుల విజయ్, మాచర్ల మాధార్, ఏసోబు, మహేష్, మందా రాంబాబు, ముత్తినేని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ 26వ వార్డులో ప్రజా దర్బార్

**గుడివాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** గుడివాడ పట్టణం 26వ వార్డు కార్మిక నగర్ సచివాలయం వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజల నుంచి ఎమ్మెల్యే రాము వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే సమస్యలకు గల కారణాలను అక్కడే ఉన్న అధికారులు, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే రాము ఆర్థికపరమైన అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కొంత సమయం పట్టినా తప్పకుండా పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ముందుగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పించిన పీజీఆర్ ఎస్ ఒక చక్కటి వ్యవస్థ అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సచివాలయం, మున్సిపల్ కార్యాలయం, ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని ఎమ్మెల్యే రాము తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 26వ వార్డులో రూ.3.50 కోట్లకు పైగా సంక్షేమ నిధులు అందించామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుడివాడ పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. గతంలో ప్రచారం కోసం ట్యాంకర్లను తిప్పే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితిని మార్చే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు.పట్టణ పరిశుభ్రత విషయంలో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాము కోరారు. మన ఇల్లు మాత్రమే కాకుండా పరిసరాలు, మన వీధులు కూడా పరి



శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే రాము కోరారు.స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, తాసిల్దార్ ప్రసాద్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,పట్టణ టీడీపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, టిడిపి నేతలు బొంబాయి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ నేరుసు కాశి, కాగిత శివశంకర్, రెడ్డిఅప్పారావు, యేసుపాదం, నిరంజన్, లోయ విజయ్, వార్డు నాయకులు పైడిముక్కల వంశీ, షేక్ నాగూర్ భాష,షేక్ మహబూబ్ సుభాని, దావూద్ అమిర్ భాష, ఎలక్ట్రికల్ బ్రహ్మానందం, నందు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని జోనల్ కమిషనర్ కు వినతి : గుర్రంపల్లి శ్యామల రాజ్




**రాజేంద్రనగర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రంపల్లి శ్యామల రాజ్ కలిసి అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. గురువారం జోనల్ కార్యాలయంలో ఆయన స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఇంతకు మునుపు దళిత బంధు పథకంలో అనర్హులకే లబ్ధి చేకూరిందని అన్నారు.చాలీచాలని వేతనాలతో బతుకులు ఈడ్చే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వపరంగా రావలసిన బెనిఫిట్స్ జీవోల అమలుకు చొరవ చూపాలన్నారు.వారి వేతనాల పెంపుకు సహకారం అందించాలని కోరారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం సందర్భాలు చాలా ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి తోపాటు పలు ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని శామల్ రాజ్ తెలిపారు.

## విచారణ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

**అనంతపురం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** హేఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని నాయక్ నగర్లో ఉన్న 49వ సచివాలయం కిందనున్న 179, 180, 181 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా జరుగుతున్న విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో ప్రక్రియలో భాగంగా ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాలో పేర్ల సవరణలు, వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు బిఎల్ ఓల ద్వారా ముందుగానే నోటీసులు అందజేయడం జరగగా, నోటీసులు అందుకున్న ఓటర్లకు సదరు వ్యత్యాసాలపై స్పష్టత కోసం ఏఈఆర్ఓ సమక్షంలో విచారణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరం పరిధిలో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, రద్దీ



కాకుండా రోజువారీ షెడ్యూల్ ప్రకారం కేటాయించిన సమయాల్లోనే ఓటర్లు విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విచారణ ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, పూర్తి పారదర్శకతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, టిపిఓ ఓంకార్ రెడ్డి, సంబంధిత బిఎల్ఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లిలో తిరంగా ర్యాలీ






**రాజేంద్రనగర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 294 నుండి ప్రజా భవన్ వరకు బిజెపి నాయకులు తిరంగా ర్యాలీ నిర్వహించారు.గురువారం బిజెపి గోల్కొండ ఇన్చార్జ్ వై. శ్రీధర్,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, స దాల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీలో స్థానిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఐక్యతను చాటాలని వై.శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి స్వర్ణలత రెడ్డి,కోరని సదానంద్, హరికిషన్, సోల్కర్ రెడ్డి, బాబురావు, పి.వాసు, బాలకృష్ణ,నర్సింగరావు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ నగరంలో డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్వీర్యం..!!



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
విశాఖ నగరంలో డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి నగర పోలీసు కమీషనర్ డ్రా .శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్., అధ్యక్షతన, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో డిప్యూటీ డి.జి ఆర్.సుధాకర్, ఐ.పి.ఎస్., వారి ఆధ్వర్యంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, ఆర్.పి.ఫ్, కస్టమ్స్, సెంట్రల్ ఎక్సజ్, డి.ఆర్.ఐ, పోర్టు సి.ఐ.ఎస్.ఫ్, ఈగల్, ఐ.బి, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, ఇన్కమ్ టాక్స్( ఇన్వెస్టిగేషన్), కోస్ట్ గార్డ్ అధికారులతో కలిసి కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగినది.గురువారం సాయంత్రం పలు శాఖల అధికారులు మరియు వారి సిబ్బంది, నగర పోలీసు అధికారులు పాల్గొన్న ఈ కో-ఆర్డినేషన్ మీటింగ్ నందు సింతటిక్ డ్రగ్స్, సెమీ సింతటిక్ డ్రగ్స్ యొక్క కింగ్ పిన్స్ అరెస్టుల పై, వాటి ప్రధాన మూలాల గుర్తింపులపై పలు చర్చలు జరిపి, ఉమ్మడిగా తగు నిర్ణయాలు తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపి పాటుగా నార్కోటిక్ కంట్రోల్ అధికారులు , నగర డి.సి.పి-01, డి.సి.పి-02, ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, సీఐ లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మజ్జివలసలో బెల్ట్ షాప్ పై దాడి..!!



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
విశాఖ సిటీ పోలీస్ కమీషనర శంకబ్రత బాగ్చి ఐపీస్ ఆదేశాల మేరకు భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మజ్జివలస ప్రాంతంలో అక్రమ బెల్ట్ షాప్ పై దాడి నిర్వహించారు.ఈ దాడిలో 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు.ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అక్రమ మద్యం అమ్మకాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని సి.ఐ హెచ్చరించారు.అక్రమ మద్యం అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## టిప్పర్లకు 'ఆటోమేటిక్ లోడ్ కవర్లు' : కేంద్రం




**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
లారీలు, డంపర్ల నుంచి చెత్త పడకుండా 2027 ఏప్రిల్ 1 నుంచి వాటికి ఆటోమేటిక్ లోడ్ కవర్లను కేంద్రం తప్పనిసరి చేసింది. ప్రయాణంలో ఇవి లోడ్ ను పూర్తిగా కప్పుతాయి. కవర్ తెరిచి ఉంటే క్యాబిన్లో అలర్ట్ వస్తుంది. ఇది రహదారుల పరిశుభ్రతతో పాటు బైకర్ల సురక్షిత ప్రయాణానికి ఎంతో దోహదపడుతుం[redacted].

## గాజువాక పోలీసు స్టేషన్ స్టేషన్ హత్యాయత్నం కేసులో..!!



**విశాఖపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** గాజువాక పోలీస్ స్టేషన్లో సీ ఆర్ .నెంబర్ .174/2024, యూ /ఎస్ 307 ఐపీసీ కింద నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు నారికేళం రాంబాబు నకు, VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం, గాజువాక లోని ఎస్ .సీ .ఎం యూ నెంబర్ .132/2024 కేసులో శిక్ష విధించబడింది.కేసు వివరాల ప్రకారం, పిర్యాది లంకా గణపతి వయసు 30 సం. గోల్జం గ్రామం, ఎల్ . కోట మండలం విజయ నగరం జిల్లా బ్రతుకుదెరువు నిమిత్తం విశాఖపట్నం లోని శ్రీనగర్ దక్షా షిప్పింగ్ కంపెనీలోని వెంకట్ అనే ఓనర్ వద్ద 1 సం.నుండి ఏపీ 39 యూపీ 6246 నెంబర్ గల లారీ కి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు ఆ లారీ కి పిర్యాది తో పాటు నారికేళం రాంబాబు ఇద్దరు ఆల్టర్నేటివ్ గా పనిచేస్తూ ప్రతి 5 రోజులు డ్యూటీ చేసి తర్వాత 5 రోజులు రెస్ట్ ఉంటుంది పిర్యాది తేది 17.03.24 న డ్యూటీ ఎక్కి తేది 24.03.24 దిగవలసి ఉండగా ముద్దాయి నారికేళం రాంబాబు డ్యూటీ కి రిలీవ్ చేయమని పిర్యాది కాల్ చేసిన రాకుండా పిర్యాది తో బూతుల తిట్టి నేను రాను ఏమిచేసుకుంటావో చేసుకో అని ఇద్దరు ఫోన్లో గొడవపడి అది మనసులో పెట్టుకున్న నిందితుడు తర్వాత రోజు అనగా తేదీ 25.03.2024 న ఉదయం సమయం సుమారు 10:30 గంటలకు ప్రణాళిక ప్రకారం పిర్యాది ను హతమార్చాలని ఉద్దేశంతో తన జేబులో ప్రణాళిక ప్రకారం కానీఫ్ తీసుకొని వచ్చి పిర్యాది తో కావాలని గొడవపడి చంపాలనే ఉద్దేశం తో పిర్యాది గుండెల మీద, మరియు చేతి భుజం మీద విచక్షణ రహితంగా దాడి చేసినాడు చుట్టూ పక్కల వారి సహకారం తో దగ్గరలో ఉన్న ఆర్కే హాస్పిటల్ లో చికిత్స పొందినట్లు పిర్యాది ఇచ్చిన ఎమ్మెల్సీ స్టేట్మెంట్ మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పైన దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలు, వైద్య ఆధారాలు మరియు సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయి.ఈ మేరకు VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎస్. కవిత , తేదీ 13.08.2026 న తీర్పు వెలువరిస్తూ నిందితుడు కి నాలుగు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష (సింపుల్ ఇంపరిస న్మెంట్ ) మరియు రూ.5,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 4 (నాలుగు) నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించిన గాజువాక సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు , ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోతిన రాంబాబు, అలాగే సాక్షుల హాజరు, కోర్టు రికార్డుల నిర్వహణ, కేసు పర్యవేక్షణ మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంలో విశేష కృషి చేసిన సీ ఎం ఎస్ హెడ్ కానిస్టేబుల్ బి. నరసింహా మూర్తి మరియు ప్రాసెస్ కానిస్టేబుల్ కే .ప్రకాష్ పాత్ర నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా నిలిచారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ లో జాతీయ గ్రంధ పాలకుల దినోత్సవం

**రాజేంద్ర నగర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ లో జాతీయ గ్రంధ పాలకుల దినోత్సవని ఘనంగా జరిగింది.దేశంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడైన డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని భారతదేశంలో ఆగస్టు 12న జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్ర పటానికి విశ్వ విద్యాలయ డీన్ ఆఫ్ పీ జీ స్టడీస్ డాక్టర్ కే బీ ఈశ్వరి,విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి, విశ్వ విద్యాలయం గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్ లు పుష్పాంజలి ఘటించారు.దేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి కి అయన చేసిన సేవలని కొనియాడారు.విద్యార్థులుఅధ్యాపకుల జీవితాల్లో గ్రంథాలయాలు పోషించే కీలక పాత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ,నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.







## ఇంద్రకీలాద్రిపై నేటి నుండి 16 వరకు త్రయాహ్నిక "వరుణ యాగములు, వరుణ జపములు"

**విజయవాడ, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను నివారించి, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, నదులు, చెరువులు, జలాశయాలు నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ప్రత్యేక వైదిక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నేటి నుండి ఆదివారం వరకు 3 రోజుల పాటు త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా "వరుణ యాగములు, వరుణ జపములు" ఘటాభిషేకములు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి రోజు శుక్రవారం ఉదయం 06:15 నుండి 08:30 వరకు (దుర్గాఘాట్ వద్ద): విఘ్నేశ్వర పూజ, వరుణ అనువాక సహిత కారక పారాయణలు.ఉదయం 09:00 నుండి (పాత యాగశాల వద్ద): విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మండపారాధన, ప్రధాన దేవతలు, వరుణ, ఋష్య శృంగ, నవగ్రహ, అష్ట దిక్పాలకులకు పురుష సూక్త [redacted]ధానాన పూర్వక [redacted].సాయంత్రం 04:00 నుండి 06:00 వరకు: గణపతి, ఇంద్ర, వరుణ, ఋష్య శృంగ, మండప దేవతా ఆవాహనలు, మండప పూజ. రెండవ రోజు శనివారం ఉదయం 06:30 నుండి 08:30 వరకు (దుర్గాఘాట్ వద్ద): వరుణ అనువాక కార్యక్రమము, మండప పూజ.ఉదయం 09:00 నుండి 11:00 వరకు (పాత యాగశాల వద్ద): రుద్రహోమం.సాయంత్రం: వివిధ హోమములు, మండప దేవతా హోమములు, విశేష పూజలు. మూడవ రోజు (ముగింపు) ఆదివారంఉదయం 06:30 గంటలకు: దుర్గాఘాట్ నుండి పవిత్ర కృష్ణానదీ జల గ్రహణము.ఉదయం 07:00 గంటలకు: శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మహాన్యాస పారాయణము.ఉదయం 07:30 గంటలకు: శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో "ఘటాభిషేకం" ప్రారంభం, శత అనువాహక, కారక పారాయణాలు, మండప దేవతా హోమములు, జయాదులు.ఉదయం 10:30 గంటలకు: పాత యాగశాల వద్ద "మహా పూర్ణాహుతి" తో ఉత్సవ సమాప్తి. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,సకాల వర్షాలు,పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ దేవాదాయ శాఖ [redacted] కార్యక్రమం చే[redacted]న్నామని ఈవో తెలిపార[redacted]

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .